క్లుప్తంగా

రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికలకు సమాయత్తం

ఖమ్మంవ్యవసాయం: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లా బ్రాంచి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశాల మేరకు ఎన్నికల అధికారిగా జిల్లా సహకార అధికారి విజయకుమారి నియమితులయ్యారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లా బ్రాంచిలో మొత్తం 727 మంది ఓటర్లు ఉన్నట్లు సొసైటీ నిర్వాహకులు జాబితాను విడుదల చేశారు. ఓటర్ల జాబితాలను కలెక్టర్ కార్యాలయం, నగరంలోని వీడీవోస్ కాలనీలో ఉన్న కార్యాలయం (ఇంటి నంబర్ 15–11–59), మున్సిపల్ కార్యాలయం, జిల్లా సహకార కార్యాలయం నోటీసు బోర్డులపై ఉంచారు. ఆ జాబితాల్లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే మూడు రోజుల్లో తెలియజేయాలని విజయకుమారి ఒక ప్రకటనలో సూచించారు.

నేడు న్యాయవాద సహకార సంఘ సమావేశం

ఖమ్మంలీగల్: జిల్లా న్యాయవాద సహకార సంఘం సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం మధ్యాహ్నం 12 నుంచి ఖమ్మం బార్ అసోసియేషన్ హాలులో నిర్వహిస్తున్నట్లు సంఘం జనరల్ సెక్రటరీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో 2022–23 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంలో న్యాయవాద సహకార సంఘం సభ్యులు అందరూ హాజరు కావాలని పేర్కొన్నారు. నూతన డైరెక్టర్ల ఎన్నిక తదితర అంశాలపై సమావేశంలో చర్చిస్తామని పేర్కొన్నారు.

పట్టుబడిన వాహనాలకు రేపు వేలం

నేలకొండపల్లి: స్థానిక ఎక్సైజ్ స్టేషన్ శనివారం వాహనాలను వేలం నిర్వహిస్తున్నట్లు నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ విజేందర్ తెలిపారు. మండల కేంద్రంలోని కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాల కు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండు ఆటో రిక్షాలు, ఇన్నోవా కారు, హీరో స్ప్లెండర్లు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావునా వేలంలో పాల్గొనదలచిన వారు నిబంధనలు పాటించాలని సూచించారు.

షాదీఖానాలో హలీం దుకాణానికి..

ఖమ్మంఅర్బన్: రంజాన్ మాసం సందర్భంగా నగరంలోని ఉర్దూఘర్ షాదీఖానాలో హలీం దుకాణం నిర్వహించుకోవడానికి శనివారం వేలంపాట నిబంధనలను అనుసరించి నిర్వహిస్తున్నట్లు ఖమ్మంఅర్బన్ తహసీల్దార్ ఎం.శైలజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం హలీం–హరీస్ దుకాణం నిర్వహణకు ఉదయం 9.30 గంటలకు ఆర్డీఓ సమక్షంలో అర్బన్ తహసీల్‌లో వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

మా భూమిని రక్షించండి

ఖమ్మం మామిళ్లగూడెం: తమ భూమిని రక్షించాలని నాయకన్ గూడెంకు చెందిన పాలెబోయిన వెంకన్న, సరోజిని కోరారు. గురువారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... వారి నాలుగు కుంటల భూమిలో ఇల్లు కట్టుకుందామనుకుంటున్న సమయంలో ఆ భూమిని ఒక వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకపోయినా గుడిపేరుతో బెదిరింపులు చేస్తున్నాడన్నారు. ఇలా బెదిరించడంతో తన కుమారుడు ఉపేందర్ ఆత్మహత్యకు పాల్పడి ఆస్పత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టు మిట్టాడుతున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సార్
వినోద	బలగం
సాయిరాం	ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి
ఆదిత్య	కబ్జ
శ్రీనివాస	షాజాం
సుందర్	సింహో

– ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	2
వంకాయ	26		10
బెండకాయ	56	పాలకూర	3
పచ్చిమిర్చి	38		10
కాకర	36	చుక్కకూర	2
బీర	46		10
దొండ	44	తోటకూర	2
పొట్లకాయ	36		10
చిక్కుడు	76	గోంగూర	2
గోరుచిక్కుడు	46		10
క్యాబేజీ	14	మెంతికూర	5
క్యాలీఫ్లవర్	25		20
ఆలుగడ్డ	18	కొత్తిమీర	1
చామగడ్డ	66		15
క్యారెట్	16	పుదీన	1
క్యాప్సికం	56		15

–ఖమ్మం వ్యవసాయం

ఆయానే టీచర్.. ఆమే అన్నీ!

- మూడేళ్లుగా టీచర్ లేకుండానే కొనసాగుతున్న అంగన్‌వాడీ సెంటర్
- నానాటికీ పడిపోతున్న చిన్నారుల హాజరుశాతం
- అయినా పట్టించుకోని అధికారులు



పుతానీతండా పాఠశాలలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం

రఘునాథపాలెం: గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు మూడేళ్ల వయస్సు నుంచి బోధన అలవాటు చేసేలా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఇదే క్రమంలో రఘునాథపాలెం మండలం పుతానీతండా గ్రామపంచాయతీలోనూ కేంద్రాన్ని ఏర్పాటుచేసినా నిర్వహణ లోపంతో చిన్నారులకు పౌష్టికాహారం మాటేమో కానీ అసలు హాజరుశాతమే నానాటికీ పడిపోతోంది. ఈ కేంద్రంలో మూడేళ్లుగా టీచర్ లేకపోవడంతో ఆయానే అన్నీ తానే అయి నిర్వహిస్తుండగా.. వచ్చినవాళ్లకు వండి పెట్టడంతో సరిపెడుతుండడంతో విద్యాబోధన అటకెక్కింది.

అప్పుడు 30 మంది.. ఇప్పుడు 10 మంది

పుతానీతండాలో అంగన్‌వాడీ సెంటర్ ఏర్పాటుచేసినప్పుడు టీచర్, ఆయా ఉండేవారు. అప్పట్లో 30 మందికి పైగా చిన్నారులు కేంద్రానికి రావడంతో వారికి పౌష్టికాహారం అందజేస్తూనే ఆటపాటలతో కూడిన విద్యాబోధన కొనసాగేది. ఆ తర్వాత ఇక్కడ టీచర్‌గా ఉన్న రహీమాను డిప్యూటేషన్‌పై ఖమ్మం నగరంలోని ఒక సెంటర్‌కు కేటాయించారు. ఆతర్వాత ఎవరినీ నియమించక ఆయాతోనే మూడు సంవత్సరాలుగా నెట్టుకొస్తున్నారు. దీంతో విద్యాబుద్ధులు నేర్పాల్సిన టీచరే లేనప్పుడు పంపినా ఉపయోగమేమిటనే భావనతో తల్లిదండ్రులు పిల్లలను పంపించడం మానేశారు. ఫలితంగా తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్లే పిల్లలు ఇంటి వద్దే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

కుక్కకాటుతో బాలుడు మృతి..

అంగన్‌వాడీ కేంద్రంలో లేకపోవడంతో తండాకు చెందిన బానోతు రవీందర్ – సంధ్య తమ కుమారుడైన బానోతు భరత్(5) ఇంటి వద్ద వదిలేసి పనులకు వెళ్లారు. దీంతో బాలుడు కుక్క కాటుకు గురై రేబిస్ లక్షణాలతో నాలుగు రోజుల క్రితం మృతి చెందాడు. ఇలా పలువురు చిన్నారులు ఇంటి వద్ద ఉంటూ ప్రమాదాలు బారిన పడుతున్నా అంగన్‌వాడీ కేంద్రానికి టీచర్‌ను కేటాయించడంపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అంగన్‌వాడీ కేంద్రం సక్రమంగా నడిచేలా టీచర్‌ను తక్షణం నియమించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై సూపర్‌వైజర్ విజయకుమారిని వివరణ కోరగా కొన్నేళ్లుగా పుతానీతండా సెంటర్ ఆయాతోనే కొనసాగుతోందని తెలిపారు. మూడు నెలల క్రితమే తాను బాధ్యతలు చేపట్టానని, టీచర్‌ను డిప్యూటేషన్‌పై ఎందుకు పంపించారో తనకు తెలియదని పేర్కొన్నారు.

భోజనం పెట్టి పంపిస్తున్నా..



గత మూడు సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్ లేరు. పక్క పంచాయతీ అయిన సూర్యతండా అంగన్‌వాడీ టీచర్ స్వప్న పర్యవేక్షణలో నేనే కేంద్రం నడుపుతున్నా. పది మంది చిన్నారులు వస్తున్నారు. వీరికి వంట చేసి భోజనం అందించాక ఇంటికి పంపిస్తున్నా.

– రాణి, అంగన్‌వాడీ ఆయా

మూడేళ్లుగా ఆయానే టీచర్



మా గ్రామంలో గత మూడు సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్ లేకుండానే కేంద్రం నిర్వహిస్తున్నారు. టీచర్ లేకపోవడంతో మా పిల్లలను సెంటర్‌కు పంపించడం లేదు. అలా ఇంటి వద్దనే ఉంచుకోవడంతో ఇటీవల చిన్నారి భరత్ మృత్యువాత పడ్డాడు.

– బి.శిరీష, పుతానీ తండా

మొక్కుబడిగానే నిర్వహణ



మా పంచాయతీలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ మొక్కుబడిగా మారింది. దీనికి బదులు అసలు ఎత్తివేస్తే పోతుంది కదా. టీచర్ లేకుండా ఆయానే కొనసాగిస్తుండడంతో మా పిల్లలను పంపడం లేదు. అనేకసార్లు కోరినా టీచర్‌ను ఏర్పాటు చేయడంలేదు.

– బి.సాయికుమార్, పుతానీతండా

ఏళ్లు గడుస్తున్నా నియామకం లేదు



సంవత్సరాలు అవుతున్న మా గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌ను నియమించకపోవడం దారుణం. మా గ్రామం మారుమూలన ఉన్నందునే ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టి ఇక్కడ టీచర్‌ను నియమించాలి.

– బి.అనూష, పుతానీతండా

బీజేపీపై యుద్ధభేరి మోగించాలి



రఘునాథపాలెం: యాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

రఘునాథపాలెం: ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేస్తున్న బీజేపీ మెడలు వంచేలా మాదిగలు, ఉపకులాలు యుద్ధభేరి మోగించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి పిలుపునిచ్చారు. ఈనెల 9న భద్రాచలంలో ప్రారంభమైన మాదిగల సంగ్రామ పాదయాత్ర గురువారం మండలంలోని వీ.వీ.పాలెం, వేపకుంట్ల, చింతగుర్తి, రఘునాథపాలెంల్లో కొనసాగింది. ఈసందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి దేశంలోని అన్ని పార్టీలు మద్దతు ఇస్తున్నా బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు పెట్టడం లేదని ఆరోపించారు. ఈ యాత్రలో నాయకులు తూరుగంటి అంజయ్య, కూరపాటి సునీల్, గాజుల నర్సింహారావు, కనకం రవి, తోళ్ల సురేష్, గట్టిగుండే క్రాంతికుమార్, రాజేష్, రవీందర్ పాల్గొన్నారు.

కూసుమంచి: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ డిమాండ్ చేశారు. గురువారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోషలిస్ట్ పార్టీల పాలేరు నియోజకవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాదిగల సంగ్రామ పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కొమ్ము రోషయ్య మాదిగ, పగిడికత్తుల ఈదయ్య మాదిగ, కందుల బాబు మాదిగ, బాలస్వామి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

సాయిమందిరంలో ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 14వ డివిజన్ మధురానగర్‌లోని సాయిమందిరం నాల్గవ వార్షికోత్సవ సందర్భంగా గురువారం లక్ష్మీగణపతి, దత్తాత్రేయ రాధాకృష్ణ సాయినాథ రుద్రహోమం, చండీయాగం పూజలు నిర్వహించారు. శుక్రవారం సాయినాథుడికి మహా పుష్పాభిషేకం, సామూహిక కుంకుమపూజలు ఉంటాయని తెలిపారు. మధ్యాహ్నం అన్నదానం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ అధ్యక్షుడు డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఉపాధ్యక్షుడు వల్లభనేని శ్రీనివాసరావులు తెలిపారు.

రామకోటేశ్వరరావుకు జాతీయ స్థాయి అవార్డు

నేలకొండపల్లి: మండలంలోని సుర్దేపల్లి గ్రామానికి చెందిన రచయిత దూత రామకోటేశ్వరరావును జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. రామకోటేశ్వరరావు దాదాపు 950 కథలు, నాలుగు సీరియల్స్, వందకు పైగా కవితలు రాశారు. తన ప్రతిభను గుర్తించి మంథనిలో ఈనెల 19న గౌతమేశ్వర సాహితీ కళా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి అవార్డును అందుకోనున్నారు. గతంలో అనేక అవార్డులు పొందారు. వచ్చే నెల 9, 10 తేదీల్లో తిరుపతిలో నిర్వహించే తెలుగు సాహిత్య బ్రహ్మోత్సవాల పోటీల్లో పాల్గొననున్నారు. అవార్డును పొందుతున్న సందర్భంగా గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



సమ్మేళనంలో పాల్గొన్న కోటేశ్వరరావు

రోడ్లకు ప్యాచ్‌లు వేయడమే అభివృద్ధా?



మాట్లాడుతున్న నగేష్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మంలో అభివృద్ధి జరిగిందని చెబుతున్న మేయర్ నీరజ కేఎంసీ కార్యాలయంతో పాటు మున్సిపాలిటీ, కొత్త బస్టాండ్లు కురుస్తుండడానికి ఏం సమాధానం చెబుతారని మాజీ ఎంపీ పొంగులేటి వర్గం నేతలు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, మునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీను, కొప్పుల చంద్రశేఖర్ ప్రశ్నించారు. నగరంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ రోడ్లకు ప్యాచ్‌లు వేయడాన్ని అభివృద్ధిగా చెప్పుకోవం గర్హనీయమన్నారు. స్వతంత్ర్య కార్పొరేటర్లుగా గెలిచిన తమను ఏనాడైనా అభివృద్ధి కార్యక్రమాలకు పిలిచారా అని ప్రశ్నించారు. అజ్మీరా అశోక్‌నాయక్, మద్ది కిశోర్‌రెడ్డి, ధరావత్ రామ్మూర్తినాయక్, బోడా శ్రావణ్, గోపి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ మధుసూదన్

తిరుమలాయపాలెం: పిండిప్రోలు సర్పంచ్ రాయల నాగేశ్వరరావుకి ఎమ్మెల్సీ తాత మధుసూదన్ గురువారం పిండిప్రోలులో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, నాయకులు తాత రవీందర్ పరికపల్లి చంద్రశేఖర్ నివాళులర్పించారు.

సర్పంచ్ రాయల నాగేశ్వరరావుకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, వేగినాటి వెంకట్రావు, నిర్మల్‌రావు, పద్మనాభుల సుధాకర్, రవి, చల్లా వెంకటేశ్వర్లు, పప్పుల ఉపేందర్, సురేష్ పాల్గొన్నారు.

'కంటివెలుగు' ప్రారంభం

తిరుమలాయపాలెం: కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బోడ మంగీలాల్ జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని దమ్మాయిగూడెంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయరాం, సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీపై విచారణ చేయాలి



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: టీఎస్‌పీఎస్ పేపర్ లీకేజీపై నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్ ఎదుట ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. సంస్థ చైర్మన్‌తో పాటు ప్రవీణ్‌ను కఠినంగా శిక్షించాలని, పేపర్ లీకేజీపై ప్రభుత్వం హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్, రాము, వివేక్, లక్ష్మణ్, వేణు, ప్రసాద్, లస్కర్, అనంత్, దివ్య, ప్రణీత, శైలజ పాల్గొన్నారు.

ఖమ్మంమయూరిసెంటర్: నిరుద్యోగుల జీవితాలతో టీఎస్‌పీఎస్సీ చెలగాటం ఆడుకుంటుందని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లీకేజీపై సిట్టింగ్ న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని, బాధ్యులైన కింది స్థాయి ఉద్యోగులపైనే కాకుండా దీనికి బాధ్యత వహించే కమిషనర్‌తో సహా బోర్డు సభ్యులందరూ బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి



పనులు పరిశీలిస్తున్న మేయర్, సుడా చైర్మన్

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 36, 46 డివిజన్‌లలో జరుగుతున్న అభివృద్ధి పనులను మేయర్ పునుకొల్లు నీరజ గురువారం పరిశీలించారు. గోళ్లపాడు చానల్‌పై నిర్మించిన పార్కులు, ఓపెన్ జిమ్, కూరగాయల మార్కెట్‌ను సందర్శించి మిగులు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. వీధి వ్యాపారుల ప్రాంగణం, రజబ్‌అలీ పార్కులను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. నగరంలోని 19వ డివిజన్ శ్రీరామ్‌నగర్, 16వ డివిజన్ దంసలాపురం ఎస్సీ కాలనీలలో 'సుడా' నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌తో కలిసి మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామోహన్, కన్నం వైష్ణవి, ప్రసన్న, కృష్ణ, చామకూరి వెంకన్న, మేడారపు వెంకటేశ్వర్లు, డీఈలు రంగారావు, ధరణికుమార్, ఏఈ సతీష్ పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు వృథా కావొద్దు



నివాళులర్పిస్తున్న తమ్మినేని వీరభద్రం

ఖమ్మంరూరల్: అమరుల త్యాగాలు వృథా కావొద్దని, వారి ఆశయసాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం మండలంలోని బారుగూడెంలో జరిగిన పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ బొడ్డు చిన్నలక్ష్మయ్య సంస్మరణ సభలో తమ్మినేని మాట్లాడారు. 1981నుండి ఈప్రాంతంలో పార్టీ ఉద్యమ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన లక్ష్మయ్య సేవలు మరువలేనివని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పార్టీ ముందుండి పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.రమేష్, నంద్ర ప్రసాద్, బి.వెంకటనారాయణ, సుదర్శన్‌రెడ్డి, మోహన్‌రావు, రవికుమార్, సీతారాంరెడ్డి, వెంకటేశ్వరరావు, రమేష్, లాలు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెం గ్రామపంచాయతీలో వివిధ అభివృద్ధి పనులకు, ఉపాధి హామీ పథకంలో మంజూరైన పనులకు గురువారం సర్పంచ్ రావేళ్లమాధవి, ఎంపీటీసీ యరగర్ల హనుమంతురావులు శంకుస్థాపన చేశారు. లింక్‌రోడ్లు, సీసీరోడ్లు తదితరల పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు లాల్ సింగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతుంబాక నరేష్, టీఆర్ఎస్ మండల కార్యదర్శి తేజావత్ రామోజీ, ఆత్మ డైరెక్టర్ భానోతు కీమా, వాసు, మాలోతు దేవేందర్, గుగులోతు నాగేంద్ర, బానోతు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: మండలంలోని పోలేపల్లిలో మంజూరైన సీసీరోడ్ల నిర్మాణానికి ఎంపీపీ బెల్లం ఉమ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరత్నం, జెడ్పీటీసీ ఎండపల్లి వరప్రసాద్, సుడా డైరెక్టర్ సంజీవరెడ్డి, ఎంపీటీసీ కె.కళమ్మ, గార్ల శేఖర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఫోర్జరీ విషయంపై అధికారులు స్పందించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మంరూరల్: కొన్ని నెలలుగా ల్యాండ్ కన్వర్షన్‌లో నిర్మించిన ఇళ్లు, లే అవుట్ల గురించి ప్రభుత్వాధికారుల ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ గురువారం బీజేపీ ఆధ్వర్యంలో రూరల్ తహసీల్దార్ టి.సుమకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరభద్రం మాట్లాడుతూ... రూరల్ మండలంలో భూ బకాసురులు, దళారులు, అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి కోట్ల విలువైన భూములను కొల్లగొడుతున్నారన్నారు. దీంతో పాటు వందల ఇళ్లకు అనుమతులు, లే అవుట్ అనమతులు ఫోర్జరీ సంతకాలతోనే తీసుకున్నారని ఇలా చేయడంతో ప్రభుత్వాదాయానికి కోట్లలో గండి పడుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ విషయంలో విచారణ జరిపించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు కోటమర్తి సుదర్శన్, శ్రీను, వి.వేణు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కలను సంరక్షణ కేంద్రాలకు తరలించాలి

ఖమ్మంమయూరిసెంటర్: కుక్కలను చంపొద్దని, సంరక్షణ కేంద్రాలకు తరలించాలని జంతు ప్రేమికులు కోరారు. పలు డివిజన్‌లలో కుక్కలను చంపి డంపింగ్ యార్డ్‌లో పడవేస్తున్నారనే ఆరోపణలతో జంతుప్రేమికులు గురువారం నగరంలోని డంపింగ్ యార్డ్‌ను సందర్శించారు. కావాలనే కొంత మంది కుక్కలను చంపుతున్నారని ఆరోపించారు. చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శం

నేలకొండపల్లి: పొట్టి శ్రీ రాములు జీవితం నేటి తరానికి ఆదర్శమని వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షుడు కొత్తా సోమశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం పొట్టి శ్రీరాములు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య మహాసభ అందించిన పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. జోన్ చైర్‌పర్సన్ షరాబు పవన్‌కుమార్, కార్యదర్శి పసుమర్తి శ్రీనివాస్, కోశాధికారి దేవరశెట్టి కృష్ణ సిద్ధార్థ పాల్గొన్నారు. వాసవి క్లబ్, వనిత భక్తరామదాసు ఆధ్వర్యంలో దివ్యాంగులకు దుప్పట్లు, డైపర్స్, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అధ్యక్షురాలు దోసపాటి ఉషారాణి, కళ్యాణి, చంద్రశేఖర్, కొత్తా కరుణ, చారుగుళ్ల స్వాతి పాల్గొన్నారు.



నేలకొండపల్లి: నోట్ పుస్తకాల పంపిణీ..

ఖమ్మం మామిళ్లగూడెం: పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పీఎస్ఆర్ రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అధ్యక్షుడు గొళ్ల రాధాకృష్ణమూర్తి, గెల్లా రవి, డాక్టర్ డీపీసీ రావ్ శ్రీనివాస్, వరప్రసాద్, దివాకర్ గుప్త, సతీష్, లక్ష్మి నరసింహారావు, రవికుమార్ , జయరాం, రామారావు, పుల్లారావు, లక్ష్మినారాయణ, పి.సతీష్, శేఖర్, రవీందర్, రామకృష్ణ, రామ్మోహన్, సుబ్బారావు, కొదుమూరు భద్రయ్య , బసవేశ్వరరావు, మల్లి కార్జునరావు పాల్గొన్నారు.



ఖమ్మం మామిళ్లగూడెం: నివాళులర్పిస్తున్న నాయకులు

అటెన్షన్ ప్లీజ్

పొంచి ఉన్న ప్రమాదం

నగరంలోని 7వ డివిజన్ ఖానాపురంలోని ప్రధాన రోడ్డులో వేసిన సీసీ రోడ్డుకు ఆనుకొని డ్రైయిన్ నిర్మాణం చేశారు. గత ఏడాది కురిసిన వర్షాలకు సీసీ రోడ్డు అచ్చులు కొట్టుకుపోయి గుంతలా ఏర్పాడి ప్రమాదకరంగా మారింది. ఖానాపురం నుంచి టేకులపల్లి, గోశాలకు రాకపోకలు సాగించే ఈ రోడ్డులో నిత్యం వాహనాలు, విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. కావున వాహనదారులు ఆదమరిచి ఆ సైడ్ డ్రైయిన్‌లో పడకముందే సీసీ రోడ్డుకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – ఖమ్మంఅర్బన్



ప్రశ్నించాల్సిన అధికారి : కుమార్
మున్సిపల్ ఏఈ ఖమ్మం
సెల్ నంబర్: 94412 25169